www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 5 ఆగస్టు 2023
5
అన్నమయ్య






కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

అంగళ్లులో తీవ్ర ఉద్రిక్తత

టిడిపి, వైసిపి పరస్పరం రాళ్ల దాడి
చంద్రబాబు కాన్వాయ్‌పైనా...
ఆరుగురు టిడిపి కార్యకర్తలకు గాయాలు
20 వాహనాలు ధ్వంసం
పెద్దిరెడ్డి రౌడీయిజాన్ని పాతాళానికి తొక్కేస్తా : నారా చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-కురబలకోట/మదనపల్లె అర్బన్

అధికారపార్టీ అండగా అన్నమయ్య జిల్లాలోని కురబలకోట మండలం అంగళ్లులో వైసిపి శ్రేణులు రెచ్చిపోయారు. సాగు నీటి ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు శుక్రవారం ములకలచెరువు మండలంలోని సోంపాళ్యం వద్ద నాయని చెరువు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును సందర్శించి ములకలచెరువు మీదుగా కాండ్లమడుగు క్రాస్ వద్ద నున్న హంద్రీనీవా కెనాల్‌ను పరిశీలించారు. అనంతరం అంగళ్లుకు చేరుకొని మదనపల్లె బైపాస్ రోడ్డులో టిడిపి నాయకులు గజమాలతో సత్కరించారు. మదనపల్లె బైపాస్ రోడ్డులో టిడిపి నాయకులు మీదుగా రోడ్డు షో నిర్వహించారు. మదనపల్లె కురబలకోట మండలం అంగళ్లు శుక్రవారం రణరంగంగా మారింది. రెచ్చిపోయిన వైసిపి కార్యకర్తలు టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మీదపై రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఎన్ఎస్‌జి కమాండోలు బాబుకు రక్షణగా నిలబడ్డారు. వైసిపి మూకల దాడిలో ఆరుగురు టిడిపి కార్యకర్తలు గాయపడ్డారు. టిడిపి బ్యానర్లను వైసిపి శ్రేణులు చించి వేశాయి. రెండు గ్రూపులు బాహాబాహికి దిగాయి. పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు. చంద్రబాబు అంగళ్ల నుండి వెళ్లిపోయిన తర్వాత మళ్ళీ వైసిపి మూకలు మరోసారి దాడులకు తెగబడ్డారు. 20 వాహనాల అద్దాలు ధ్వంసం చేశారు. పోలీసులు లాఠీచార్జ్ చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. చంద్రబాబు సాగునీటి ప్రాజెక్టుల సందర్శన సందర్భంగా గురువారం నుండి ఉమ్మడి జిల్లాలో ఉద్రిక్తత ఏర్పడింది. చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటామని వైసిపి నాయకులు ప్రకటించారు. పుంగనూరులో అడుగు పెట్టనివ్వమన్నారు. పోలీసులు చంద్రబాబు రోడ్డు షోకు అనుమతి నిరాకరించారు. గురువారం నుండి రెండు గ్రూపులు మొహరించాయి. అడ్డుకోవడానికి వైసిపి, బాబు పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి శ్రేణులు పట్టుపట్టాయి. వైసిపి శ్రేణులు నల్ల జెండాలతో నిరసన తెలిపారు. చంద్రబాబు వ్యతిరేకంగా తంబళ్లపల్లిలో నల్ల జెండాలతో నిరసన తెలిపారు.



అంగళ్లులో మాట్లాడుతున్న చంద్రబాబు



అంగళ్లులో మోహరించిన టిడిపి, వైసిపి శ్రేణులు

ర్శించారు. ఇలాంటి వారిని భూస్థాపితం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పుంగనూరుకు వెళ్తున్నా ఆ పుడింగి సంగతి తేలుస్తానని సవాల్ చేశారు. బాంబులకే భయపడలేదని నాలుగు రాళ్లు వేస్తే భయపడతానా అంటూ ఎదురు దాడి చేశారు. పులివెందుల వెళ్లాను, చిత్తూరులో పర్యటించడానికి అడ్డంకి ఎందుకు అని ప్రశ్నించారు. ఈ జిల్లాలోనే పుట్టాను ఇలాంటి రాజకీయాలు చాలా చూశానని పేర్కొన్నారు. ఎన్ఎస్‌జిపై దౌర్జన్యం చేయడం టిడిపి మీద దౌర్జన్యం చేస్తే వదిలేది లేదన్నారు. డిఎస్పి అసమర్థత కారణంగానే దౌర్జన్యం జరిగిందని, యూనిఫారం విప్పేయాలని సూచించారు. వైసిపి నాయకులు పోలీసుల అండదండలతో దౌర్జన్యాలు చేస్తున్నారని పోలీసులు లేకుండా ధైర్యం ఉంటే ముందుకు రావాలని సవాల్ చేశారు. అంగళ్లు, పుంగనూరు సంఘటన తన జీవితంలో మర్చిపోనన్నారు. ఇది ఒక బ్లాక్ డే గా వర్ణించారు. ఇంతకు ఇంతా తీర్చుకుంటానని పేర్కొన్నారు. తప్పకుండా చర్యలు తీసుకుంటానన్నారు. గాయపడిన కార్యకర్తలకు అండగా ఉంటా నని చంద్రబాబు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు అమరనాథ్‌రెడ్డి, ఉమామహేశ్వరావు, ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైసిపి, టిడిపి శ్రేణుల పరస్పర దాడిలో ధ్వంసమైన కార్లు

పెద్దిరెడ్డి రౌడీయిజాన్ని పాతాళానికి తొక్కేస్తా

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి సోదరుల అరాచకాలు తారా స్థాయికి చేరాయని చంద్రబాబు ఆరోపించారు. మీ రౌడీయిజాన్ని, అరాచకాలను పాతాళం లోకి తొక్కేస్తానని హెచ్చరించారు. ఇలాంటి నీచ రాజకీయాలు రాష్ట్రంలో ఎప్పుడూ లేవన్నారు. పెద్దిరెడ్డి పతనం ఈ రోజు అంగళ్ళు నుంచి ప్రారంభమైందన్నారు. ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు. దీంతో మరో సారి రాళ్ళ దాడి జరిగింది. రక్షణ సిబ్బంది బాబుకు రక్షణగా నిలపడ్డారు. అంగళ్లలో ఉద్రిక్తత మంత్రి రామచంద్రారెడ్డి, పోలీసుల పనిగా చంద్రబాబు వర్ణించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలియుగ రావణాసురుడిగా అభివ



రాళ్ళ దాడిలో గాయపడిన టిడిపి కార్యకర్తలు

కార్మికులకు తక్షణం వేతనాలు చెల్లించాలి

- కలెక్టరేట్ ఎదుట ధర్నాలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

గ్రామ పంచాయతీ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, ఎన్ఎంఆర్ సిబ్బందికి బకాయి వేతనాలు విడుదల చేయాలని సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని టెండర్ల విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గ్రామ పంచాయతీ, స్వచ్ఛభారత కార్మికులను పర్మినెంట్ చేయాలని, పెండింగ్ జీతాలివ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రం కలెక్టరుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పంచాయతీ కార్మికులు పోరాడి సాధించుకున్న 57, 132, 680 జిఒలను అన్ని జిల్లాలలో అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు జీవో నెంబర్ 132 ప్రకారం పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం ఆదేశాలు ఉన్నా అమలు చేయలేదని స్వచ్ఛభారత్ కార్మికులకు కూడా పిఎఫ్, ఇఎఫ్ఐ అమలు చేయాలని జీవో నెం 680 ప్రకారం ప్రతి కార్మికునికి రూ.పది వేల వేతనం ఇవ్వాలని కోరారు. ఆరు నెల నుంచి 18 నెలల వరకు ఉన్న బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సురేంద్ర బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల టెండర్ల విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని ఆదేశాలు ఉన్నా అమలు చేయడం లేదని పేర్కొన్నారు. కలెక్టర్, డిపిఒ, స్పందించి వెంటనే గౌరవ హైకోర్టు ఇచ్చిన సర్క్యులర్ అన్ని జిల్లాలో అమలు చేయాలని టెండర్ పద్ధతి లేకుండా విధుల్లో కొనసాగించాలని కోరారు. టెండర్ విధానం రద్దు చేయాలని తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన, పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు బి.శేఖర్ నాయక్, గోపాల్, ప్రమీల, శ్యామల, శంకర్, రెడ్డెయ్య, నాగమ్మ, ఆనంద్, శరమంద, కొండయ్య, రామాంజులు, నాగరాజు, సాయి, ఈశ్వరి, ఓబులేసు, అశోక్ పాల్గొన్నారు.

పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

జిల్లా ప్రజలందరిలో దేశభక్తి భావాలు రేకెత్తించేలా పంద్రాగస్టు వేడుకలను పెద్దఎత్తున చేపట్టేం దుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వివిధ శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ గిరీష ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని విసి హాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలపై సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పాటైన తర్వాత రెండవసారి జిల్లా కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకో బోతున్నా మన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కనువిందు చేసే రీతిలో నిర్వహించాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. దేశభక్తి ఉట్టిపడేలా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డిఇఒను ఆదేశించారు. శకటాలను ఓవరాల్‌గా కోపరేటివ్, పరిశ్రమల శాఖ జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. నవరత్నాల అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిభిం బించేలా వ్యవసాయం, డిఆర్‌డిఎ, హౌసింగ్, వైద్యం, డ్వామా, ఐసిడిఎస్, సివిల్ సప్లై, పశుసంవర్ధక, హార్టికల్చర్, పంచాయతీ రాజ్, రీ సర్వే, మున్సిపల్ తదితర అన్ని సంక్షేమ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాట్లు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా, అందరిని ఆకట్టుకునేలా ఉండాలని సూచించారు. ప్రభుత్వ శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా అభివృద్ధిపై సందేశ బుక్‌లెట్‌ను సిద్ధం చేయాలని డిఐపిఆర్‌ఒను ఆదేశించారు. స్వాతంత్ర్య సమరయోధులకు, జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికారులకు వేర్వేరుగా ఏర్పాట్లు చేయాలని ఆర్‌డిఒకు సూచించారు. అత్యంత ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాల జారీకి ఈ నెల 10వ తేదీలోగా జాబితా పంపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమీక్షలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, అడిషనల్ ఎస్పీ డాక్టర్ రాజకమల్, డిఆర్‌ఒ సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నిధులు సద్వినియోగం చేసుకోండి : డిఎంహెచ్ఒ

రాయచోటి టౌన్: ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిధులు సద్వినియోగం చేసుకోవాలని డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య అన్నారు. శుక్రవారం డిఎంహెచ్ఒ కార్యాలయంలో 47 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, వైద్య విధానాల పరిషత్ పరిధిలోని 11 ఆసుపత్రుల వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పిహెచ్‌సి, సిహెచ్‌సిలోని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలు ప్రతినెల రెండవ సోమవారం నిర్వహించి పోర్టల్‌లో నమోదు చేసి కమిటీలు చేసిన తీర్మానాలను అమలు జరిగేలా నిధులు చేయాలని తెలిపారు. రోగులకు మెరుగైన సౌకర్యాలు వసతులు కల్పించడం కోసం ఎన్‌హెచ్‌ఎం నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్నాయని తెలిపారు. ప్రతినెలా ఖర్చు చేసిన నిధులు తాలూకా రసీదులు సమావేశాలకు సంబంధించిన అధికారికి సమర్పించాలని పేర్కొన్నారు. ప్రతినెల అన్ని పిహెచ్‌సి, సిహెచ్‌సి ఏరియా ఆసుపత్రి నుండి 21 తారీకులోపు హాజరు పంపగలిగితే ఒకటో తారీకు జీతాలు ఖాతాలో జమ చేయవచ్చని ఆలస్యంగా పంపడం వల్ల జీతాలు నిలుపుదల చేయవలసి వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎఒ మధుసూదన్‌రెడ్డి, ఎన్‌హెచ్‌ఎం సీనియర్ అసిస్టెంట్ గిరిధర్‌రెడ్డి, అకౌంట్ ఆఫీసర్ ప్రసాద్, వివిధ ఆరోగ్య కేంద్రాల సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

12న ఎస్ఎఫ్ఐ 2వ ప్లీనరీ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా రెండవ ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి నరసింహ పిలుపునిచ్చారు. శుక్రవారం ప్లీనర్ సమావేశాల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో జరుగుతున్న జిల్లా రెండో సమావేశాలు జయప్రదం కోసం విద్యార్థులు, మేధావులు సూచనలు, సలహాలతో పాటు భవిష్యత్తు విద్యార్థి ఉద్యమ నిర్మాణం, విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలకు విద్యార్థులు సిద్ధం కావాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానంతో పాటు ఎన్సీఈఆర్టీ తీసుకొచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్యను పూర్తిగా అందించడంలో విఫలమయ్యారన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఉపయోగపడని విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తే ప్రభుత్వం దీన్ని అమలు చేయడం చాలా దారుణమని తెలిపారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో 5000 టీచింగ్ పోస్టుల ఖాళీగా ఉన్నాయని, సరిపడా మౌలిక వసతులు లేక అనేక తీవ్ర ఇబ్బందులతో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. సంక్షేమ హాస్టల్లో చాలా బిల్డింగులు శిథిలా వ్యవస్థకు చేరాయని తెలిపారు. ఈ సమస్యలు అన్నింటి పైన జరగబోయే ప్లీనరీ సమావేశాల్లో చర్చించి భవిష్యత్ కార్యక్రమాలకు వేదిక అవుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమణ, నాయకులు ఇస్మాయిల్, ఉపేంద్ర, సిరజ్, రాము, గోవర్ధన్, సురేంద్ర, మహేష్, అజయ్, విదిష్, గోవర్ధన్, శివ పాల్గొన్నారు.

9న చలో విజయవాడను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

క్విట్ ఇండియా స్ఫూర్తితో మోడీని గద్దె దింపి దేశాన్ని కాపాడుకుందాం అన్న నినాదంతో ఈ నెల 9వ తేదీన చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేమయాలని సిఐటియు, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్, ఎమ్మెస్ రాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఎఐటియుసి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మిక వర్గ సమస్యలు 9 ఏళ్ల మోడీ పరిపాలనలో పరిష్కారం కాలేదన్నారు. కనీస వేతనం రూ.26 వేలుకు పెంచాలన్న డిమాండ్‌నుపెడచెవిన పెట్టింద న్నారు. స్కీం వర్కర్ల శ్రమను దోచుకోవటం తప్ప వారిని పర్మినెంట్ చెయ్యటం లేదని తెలిపారు. కీలక రంగాలతో సహా ప్రతి ప్రభుత్వం రంగ సంస్థను ప్రైవేటీకరిస్తామని మోడీ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ ప్రభుత్వం కొనసాగితే కార్మికులకే కాక రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తిదారులు, తదితర శ్రామికులందరికీ తీవ్రమైన నష్టం వస్తుందని తెలిపారు. కార్మికుల మద్దతుతో చేసిన రైతుల పోరాటానికి తలొగ్గి నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేసినప్పటికీ, రైతులకు మోడీ చేసిన వాగ్దానాలు ఇంత వరకు నెరవేరలేదన్నారు. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం విద్యుత్, మున్సిపల్, సహకార, విద్య, రవాణా తదితర రంగాల్లో అమలు చేస్తూ ప్రజలపై తీవ్రమైన భారాలు వేస్తోందన్నారు. పాలక వైసిపి, ప్రతిపక్ష టిడిపి ఎంపీలు పార్లమెంట్‌లో రైతు వ్యతిరేక చట్టాలను, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను బలపరచాలని తెలిపారు. మైనార్టీలపై, సామాజిక తరగతులపై సంఘపరివారం చేస్తున్న దాడులపై వైసిపి, టిడిపి, జనసేనలు నోరు విప్పటంలేదన్నారు. ఎఐటియుసి పట్టణ కార్యదర్శి సికిందర్, నాయకులు నాగేశ్వరావు, ఎల్లారెడ్డి, వెంకటేశు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న సిఐటియు, ఎఐటియుసి నాయకులు

ఉర్దూ కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

- రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

ప్రజాశక్తి-వాల్మీకిపురం



ఉత్తర్వులను ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

ఉర్దూ అకాడమీ, రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ తెలిపారు. శుక్రవారం వాల్మీకిపురంలో ఉర్దూ అకాడమీ ఉచిత శిక్షణ కోర్సుల ఉత్తర్వులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైనార్టీల సంక్షేమం, ఉర్దూ భాషాభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ఇందులో భాగంగానే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ఉర్దూ అకాడమీ, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌లో సంయుక్త ఆధ్వర్యంలో మైనార్టీ యువతకు కంప్యూటర్ కోర్సులో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 17వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 36 ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణ కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, అలాగే ఆన్ లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఈనెల మూడో వారం నుంచి శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని, ఈ ఉచిత శిక్షణ కోర్సులో ప్రవేశానికి అభ్యర్థులు కనీసం పదో తరగతి ఉత్తీర్ణులై, 40 ఏళ్ల లోపు వయసు కలిగి ఉండాలని, ఉర్దూ భాష చదవడం, రాయడం వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కోర్సు పూర్తయిన తర్వాత ఇచ్చే సర్టిఫికెట్ ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మూడు నెలల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి బ్యాచ్‌లో 30 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9398856388, 9247247828ను సంప్రదించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం ఫిరోజ్ సుల్తానా, ఉపాధ్యాయులు జమీల్ అహ్మద్, అల్లాబక్ష్, నాజ్ అఖ్తర్, హసీనా తాజ్, ఫిరోజ్ ఖాన్, గ్రంథాలయ అధికారులు జాహెద్ హుస్సేన్, ఆబిద్ హుస్సేన్, సిబ్బంది ఫిరోజ్ పాల్గొన్నారు.

జీతాల చెల్లింపులో నిర్లక్ష్యం తగదు : యుటిఎఫ్

ప్రజాశక్తి-రాయచోటి



నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు

బదిలీలు, ప్రమోషన్లు పొందిన, అప్ గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలలకు డిడిఒ కేటాయించని కారణంగా ఉపాధ్యాయుల జీతాల చెల్లింపు ప్రక్రియలో విద్యా శాఖ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్, షేక్ జాబీర్ తెలిపారు. శుక్రవారం డిఇఒ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయుల జీతాల చెల్లింపులో విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్య ధోరణిని వ్యతిరేకిస్తూ చేపట్టిన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఖజానా శాఖ స్వయంగా బదిలీ లేదా ప్రమోషన్స్ పొందిన ఉపాధ్యాయుల జీతాల చెల్లింపు కొరకు వారి వివరాలు కావాలంటూ విద్యా శాఖ అధికారులను అడగడమంటే విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు మచ్చు తునకని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభంతోటే అడ్మిషన్లు, జగనన్న విద్యా కానుక పంపిణీ, నాడు నేడు పనులు వంటివి ఉన్నాయన్నారు. కొన్ని చోట్ల ప్రాథమికోన్నత పాఠశాలలు సైతం ఏకోపాధ్యాయుడుతో నడుస్తుండడం, అక్రమ బదిలీలు, వెంట వెంటనే జరిగే పని సర్దుబాట్లతో ఎవరి పోస్ట్ ఎప్పుడు ఉడుతుందో అని మానసిక ఆందోళనలో ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. పనిచేసిన కాలానికి జీతాలు తీసుకోలేని పరిస్థితిని రాష్ట్ర విద్యాశాఖ అధికారులు కల్పించడంతో ఉపాధ్యాయ లోకం తీవ్ర మనోవేదనకు గురైనట్లు తెలిపారు. నెలల తరబడి జీతాలు రాకపోవడంతో వారి పిల్లల చదువు, పెళ్లిళ్ల కోసం తీసుకున్న బ్యాంకు లోన్లు, హోమ్ లోన్ల నెలవారి వాయిదాలు చెల్లించకపోవడంతో వడ్డీలపై వడ్డీలే కాకుండా వారి బ్యాంకు సిబిల్ రేటు క్షీణించి భవిష్యత్తులో బ్యాంకులు కూడా అప్పు ఇవ్వని స్థాయికి వారి ఆర్థిక పరిస్థితి దిగజారితోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించుటకు తగిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఈ ఉద్యమా మండలాల్లో దానికి న్ని మరింత ఉధ ృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శిలు భాస్కర్‌రెడ్డి, దావుద్దీన్, రమణమూర్తి, శ్రీధర్‌రెడ్డి ,సురేంద్ర రెడ్డి,మండలాల నాయకులు రాజారమేష్, అల్లూరు మస్తాన్, శంకర్, ప్రసాద్, హాఫీజుల్లా, శ్యాంసుందర్, రఫీ, ఇమ్రాన్, రియాజ్, రియాజ్, వెంకటరమణ, ఫయాజ్ చాంద్ భాషా, జగదీష్, రాజబాబు అంజాద్‌బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.











డిటికి వినతిపత్రం అందిస్తున్న ఎండియు ఆపరేటర్లు

ఎండియు ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-కలకడ

ఎండియు ఆపరేటర్ల గోడు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండల ఎండియు ఆపరేటర్లు స్థానిక తహశీల్దార్కు వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎండియు ఆపరేటర్లకు ప్రభుత్వం ఇచ్చిన వాహనములతో సహా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రేషన్ పంపిణీ చేసేందుకు సర్వర్లు పనిచేయకపోవడం వలన వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. సర్వర్లు పనిచేయకపోవడం ఒక ఎత్తు అయితే బియ్యం, గోధుమలు, చక్కెర, రాగులు ప్రభుత్వం నుంచి సరఫరా చేసేందుకు ప్రతి కార్డుదారు వద్ద నుంచి రెండు పర్యాయాలు వేలిముద్రలు తీసుకోవడం ఇబ్బందిగా ఉందన్నారు. ఒక పర్యాయం మాత్రమే వేలిముద్రలు వేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రతి నెల ఒకటవ తేదీ బియ్యం పంపిణీ చేయడానికి సర్వర్ సక్రమంగా పనిచేయకపోవడం వల్ల లబ్ధిదారుల నుంచి ఆగ్రహం వ్యక్తమవుతుందన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్డే

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణంలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎల్.ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఏడాది కళాశాలలో ఫ్రెషర్స్డే నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. ఈ ఏడాది సైతం నూతన విద్యార్థులకు గొప్పగా స్వాగతం పలికేందుకు ఫ్రెషర్స్ డే నిర్వహించామన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకొని నలుగురికి ఉపయోగపడేలా తయారు కావాలన్నారు.

పవన్ కల్యాణ్ను కలిసిన శ్రీనివాసరాజు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

డిఆర్డిఎ మాజీ అధ్యక్షులు, రాజంపేట నియోజకవర్గ నాయకులు ఎల్లటూరు శ్రీనివాసరాజు శుక్రవారం మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో ఆ పార్టీ అధినేత పవన్కళ్యాణ్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రాజకీయ అంశాలు, ప్రజా సమస్యల పట్ల చర్చించడం జరిగిందని, పార్టీలో ప్రవేశానికి లైన్ క్లియర్ అయినట్లు శ్రీనివాసరాజు తెలిపారు. అతి త్వరలోనే భారీ ఎత్తున కార్యకర్తలు, అభిమానుల మధ్య కోలాహలంగా పార్టీ కండువా కప్పుకోనున్నట్లు తెలిపారు.



పవన్కల్యాణ్కు పుష్పగుచ్ఛం అందిస్తున్న శ్రీనివాసరాజు

ప్రతి శుక్రవారం డ్రైడే పాటించండి

ప్రజాశక్తి-ములకలచెరువు

మండల కేంద్రమైన ములకలచెరువు, మండలంలో సోంపాలెం గ్రామంలో శుక్రవారం మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు నీటి మార్పులవల్ల వైరల్ ఫీవర్స్ వచ్చే అవకాశాలు ఇతరత్రా వ్యాధులు ప్రబలే ప్రమాదం ఎక్కువగా ఉన్నాయని, దోమలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ దోమతెరలు తప్పకుండా వాడాలన్నారు. ఇంటి పరిసరాలు, చుట్టుపక్కల పరిశుభ్రముగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ శుక్రవారం డ్రైడే పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఎఎన్ఎం ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి-కలికిరి

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే క్రిజ డైరీ ప్రధాన లక్ష్యం అని ఏరియా కో-ఆర్డినేటర్ రమేష్ తెలిపారు. క్రిజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ పది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ సంస్థ భాగస్వాములైన మహిళల ఖాతాలో బోనస్ వేయడం జరిగిందని, దీంతో పాటు మహిళా పాడి రైతులకు ఐదు లీటర్ల స్టీల్ క్యాన్లను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రామ, పాలమిత్ర డేవిడ్ కుమార్, మహిళా పాడి రైతులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలు నాటి పచ్చదనాన్ని విస్తరింపజేయాలని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని భువనగిరిపల్లె ఆర్చి వద్ద గల శ్రీ చైతన్య పాఠశాలలో ఉమ్మడి జిల్లా ఎజిఎం రమణయ్య ఆదేశాల మేరకు హరిత భారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు పరిసర ప్రాంతాలపై కూడా అవగాహన పెంచుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలే కీలకమని ప్రతి ఇంటిలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలే ప్రాణకోటికి జీవనాధారమని అన్నారు. పర్యావరణం కలుషితం కాకుండా మొక్కలు నాటి పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా హరిత భారత్ ర్యాలీ నిర్వహించి పర్యావరణ పరిరక్షణ పైన పోటీ పరీక్ష నిర్వహించి విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో అకాడమిక్ డీన్ శివశంకర్, గణిత హెచ్ఒడి శిల్ప విద్యార్థులు పాల్గొన్నారు.



పుంగనూరు చంద్రబాబు పర్యటన కార్యక్రమంలో చమర్తి జగన్మోహన్రాజు

అనుచరులతో పుంగనూరుకు 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

నీటి ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబు పుంగనూరు కార్యక్రమానికి నియోజకవర్గ టిడిపి నాయకులు చమర్తి జగన్మోహన్రాజు శుక్రవారం రాజంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి 130 వాహనాలలో భారీ ఎత్తున తన అనుచరులు, కార్యకర్తలతో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి కార్యకర్తలు చంద్రబాబు పుంగనూరు యాత్రను అడ్డుకొని దాడులకు పాల్పడినా, టిడిపి నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఎదుర్కొన్నారని అన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ను పటిష్టంగా అమలు చేయాలి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-కంభంవారిపల్లి

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య ఆదేశించారు. మండలంలోని గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని మినమరెడ్డిగారిపల్లె గ్రామంలో 104 వాహనం ద్వారా నిర్వహిస్తున్న కుటుంబవైద్యుల విధానాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లు, మందుల నిల్వ, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, గర్భిణులు, బాలింతల నమోదు, రక్తపోటు, మధుమేహవ్యాధులు గల రోగుల వివరాలను, ఇ-సంజీవిని నందు నమోదును, వారికి అందిస్తున్న సేవల నాణ్యతను పరిశీలించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల ఎదుగుదలకు సంబంధించిన ఎత్తు, బరువుల నమోదు వివరాలను, ఐరన్ ఫోలిక్ సిరప్ పంపిణీని తనిఖీ చేశారు. పోషకాహార లోపం గల పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల్లో ఎవరైనా రక్తహీనతతో బాధపడుతున్నారా అని విచారించారు. ప్రతి గురువారం విద్యార్థులకు అందజేసే ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీని తనిఖీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్యామల, హెల్త్ఎడ్యుకేటర్ బలరామరాజు, ఆరోగ్య విస్తరణాధికారి కృష్ణయ్య, ఆరోగ్య సిబ్బంది లోకేశ్వరి, రహీనబేగం, ధరణి, రెడ్డిమోహన్ పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శిస్తున్న డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య

టమోటా సాగులో సస్యరక్షణ చర్యలపై అవగాహన



రైతులకు సూచనలిస్తున్న ఉద్యానశాఖ అధికారి నాగవేణి

ప్రజాశక్తి-గాలివీడు

టమోటా సాగులో పాటించవలసిన యాజమాన పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ చర్యలపై ఎగవగొట్టివీడు, గోరాంచెరువు గ్రామాల రైతులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానశాఖ అధికారి టి.నాగమణి మాట్లాడుతూ టమోటా సాగులో విత్తనశుద్ధి ఎరువుల యాజమాన్యం, సూక్ష్మ దాతు లోపాలు నివారణ, నీటి యాజమాన్యం, పంటను ఆశించే చీడపీడలు, తెగుళ్లనివారణ, పూతపిందె దశలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. టమోటా పంటపై సూది పురుగు ఆశించడం వలన దిగుబడి, నాణ్యత తగ్గే అవకాశముందన్నారు. దీని నివారణకు పురుగు సోకని నాణ్యమైన నారు మొక్కలను చూసి తెచ్చుకుని నాటుకోవాలన్నారు. లోతు దిక్కులు చేసుకున్నట్లయితే పొలంలోని ప్యూప దశలు ఎండిపోయి చనిపోతాయి. మొక్కలు నాటిన 20 రోజులు తర్వాత ఎకరాకు 10 చొప్పున నీటి ఎరలు, ఫెరమోని ఎర్రలు, దీపపు ఎరలు ఉంచాలన్నారు. వాటికి మగరెక్కల పురుగులు ఆకర్షించబడి నీటిలో పడి చనిపోతాయి ఎకరాకు 25 నుంచి 40 చొప్పున పసుపు రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకుంటే రసం పిలిచే పురుగు లతో పాటుగా సూది పురుగులు చిగురాకుకుక అంటుకుంటాయని చెప్పారు. సూదిపురుగు నివారణకు మొదటిగా వేప నూనెను ఐదు మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రైతు భరోసా సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

మహిళా లెక్చరర్ హత్య కేసులో నిందితులు అరెస్టు

హత్యకు ఉపయోగించిన ద్విచక్ర వాహనం, కత్తులు స్వాధీనం - ఎస్పి గంగాధర్రావు వెల్లడి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని ఓ ప్రయివేట్ కళాశాలలో లెక్చరర్గా పనిచేస్తున్న రుక్సానా(32) హత్య కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్పి గంగాధర్రావు తెలిపారు. శుక్రవారం టూటౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ పట్టణంలోని శివాజీనగర్కు చెందిన కదీర్ అహమద్ భార్య రుక్సానాకు చాలా సంవత్సరాల క్రితం వివాహమైనా పిల్లలు లేకపోవడంతో భర్త కదీర్ తనకు పెళ్లయిందని చెప్పకుండా పట్టణం లోని వెంకటేశ్వరపురంకు చెందిన గౌస్పీర్ కుమార్తె ఆయేషాను రెండవ వివాహం చేసుకున్నాడని తెలిపారు. అయితే తనను మోసం చేసి పెళ్లి చేసుకున్నాడని ఆయేషా భర్త, మొదటి భార్య రుక్సానా వారి ఇరువురి కుటుంబ సభ్యుల పైన ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయేషా పుట్టింటిలో ఉన్నందున తమ చెల్లెలు భర్తకు దూరమై పుట్టింటిలో ఒంటరిగా ఉందని జీర్ణించుకోలేక కక్ష పెంచుకొని హత్య చేసినట్లు తెలిపారు. ఇందులో నిందితులు గౌస్పీర్ కుమారులు షేక్ పారేజాన్(27), షేక్ సులేమాన్(21), బషీర్అహ్మద్ కుమారుడు షేక్ ఆహమ్మద్లను అరెస్టు చేసినట్లు తెలిపారు. హత్యకు ఉపయోగించిన కత్తులను,ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసు కున్నట్లు తెలిపారు. సమావేశంలో డిఎస్పి కేశప్ప, టూటౌన్ సిఐ మురళీకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పి గంగాధర్రావు



నిందితులు ఉపయోగించిన కత్తులు, ద్విచక్ర వాహనం

ప్రతిభావంతులకు కోసూరి స్మారక నగదు పురస్కారాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

చదువులో రాణిస్తేనే విద్యార్థులకు గుర్తింపు లభిస్తుందని విశ్రాంత బ్యాంకు అధికారి అమర్ నాథ్ తెలిపారు. శుక్రవారం స్థానిక జడ్పి ఉన్నత పాఠశాలలో గత ఏడాది 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు కోసూరు నళిని స్మారక పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా అమరనాథ్ మాట్లాడుతూ జడ్పి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని తమ కుటుంబ సభ్యురాలైన కోసూరు నళిని స్మారక నగదు పురస్కారాలను పాఠశాలలో చదువులో రాణించిన ప్రతిభా వంతులకు అందిస్తున్నామన్నారు. గత ఏడాది మంచి మార్కులు సాధించిన శిరీష , తరుణ్రెడ్డి , హర్షిత, షేక్ సోనూ లకు ఒక్కొక్కరికి రూ.5వేలు నగదు, జ్ఞాపికలు, సర్టిఫికెట్లు, గ్రంథాలయ పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుపతిలో పెన్షన్ అందజేత

ప్రజాశక్తి-వాల్మీకిపురం

మండలంలోని చింతపర్తికి చెందిన నవనీతమ్మ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ తిరుపతి టాటా క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న చింతపర్తి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సాకీబ్ సొంత ఖర్చుదీశీఅవగలతో వలంటీర్ గోవర్ధన్తో కలసి తిరుపతిలోని ఆసుపత్రికి చేరుకొని, క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నవనీతమ్మకు పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సాకీబ్, వలంటీర్ గోవర్ధన్ను ఎంపిడిఒ షబ్బీర్ అహ్మద్, చింతపర్తి ప్రజలు అభినందించారు.

చుక్కల భూముల విముక్తి పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-సుండుపల్లి

చుక్కల భూముల విముక్తి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సభా భవనంలో చుక్కల భూముల విముక్తి పత్రాలను రైతులకు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.మండలంలో ఉన్న 911 మందికి చుక్కల భూమి పత్రాలలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి తీసుకోని సాహసోపేత నిర్ణయాన్ని సిఎం జగన్ తీసుకున్నారని అన్నారు. అనంతరం పౌష్టికాహారం గర్భిణీ బాలింతలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డిఒ రామకృష్ణారెడ్డి, ఎంపిపి రాజమ్మ, జడ్పిటిసి ఇస్మాయిల్, సర్పంచ్ ఆకుల శ్రీనివాసులు, కో-ఆప్షన్ కలీంబాషా, మాజీ ఎంపిటిసి అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, సర్పంచులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు కృషి

కలకడ : మండల కేంద్రమైన కలకడ ఎంపిడిఒ కార్యాలయంలో నందు ఎంపిడిఒ పరమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల దినోత్సవంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10న గురువారం జాతీయ నులిపురుగుల దినోత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో వైద్యాధికారులు ఎర్రకో టపల్లి, కలకడ వైద్యాధికారులు, ఎంఇఒ అధ్యక్షతన మండలంలోని అన్ని స్కూళ్లకు, ఎన్డిడి కార్యక్రమం జరుగుతుందన్నఆరు. .జాతీయ నులి పురుగుల దినోత్సవం రోజున నూటికి నూరు శాతం పిల్లలు తప్పిపోకుండా అందరికీ అల్బెండజోల్ మాత్రలు మింగించాలని ఎంఇఒ తెలిపారు. మండల వైద్యాధికారులు మాట్లాడుతూ సంవత్సరంలో రెండు పర్యాయాలు ఆగస్టు, డిసెంబర్ జనవరిలో రెండు సార్లు ఈ ప్రోగ్రాం జరుపబడుతుందని వైద్యాధికారులు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ మునీంద్రనాయక్ వైద్యాధికారులు పి.జవహర్ బాబు. వై.మోహన్. ఎంపిహెచ్ఇఒలు వెంకటేశు, జయరామయ్యలు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు : సిఐ

రైల్వేకోడూరు: రైల్వే కోడూరు సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు అందరి సహకారం అవసరమని సిఐ మధుసూదన్రెడ్డి అన్నారు. శుక్రవారం కోడూరు ఇన్స్పెక్టర్గా ఆయన బాధ్యతలు చేపట్టారు. గతంలో సిఐగా పనిచేసిన విశ్వనాథరెడ్డి బదిలీ కావడంతో గత కొద్ది రోజులుగా ఆ పోస్టు ఖాళీగా ఉంది. ఆ స్థానంలో మధుసూదన్ రెడ్డిని ప్రభుత్వం నియమిం చడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని అన్నారు. మట్కా, పేకాట, నిర్వాహకుల పైన, గుట్కా, గంజాయి విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచి వాటిని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కృషి చేస్తానని అన్నారు.

సుప్రీం కోర్టు తీర్పు బిజెపికి చెంపపెట్టు

రాజంపేట అర్బన్ : రాహుల్ గాంధీపై బిజెపి నాయకులు పెట్టిన అక్రమ పరువు నష్టం కేసులో సూరత్ జిల్లా కోర్టు విధించిన రెండు సంవత్సరాల జైలుశిక్షపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడాన్ని కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేస్తోందని నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జి పూలభాస్కర్ పేర్కొన్నారు. ఇది ఒక చారిత్రక తీర్పని, దేశ సర్వోన్నత న్యాయస్థానం ధర్మాన్ని, న్యాయాన్ని, చట్టాన్ని, సత్యాన్ని కాపాడిందని అన్నారు. ఇది బిజెపికి, మోడీకి చెంప పెట్టు లాంటిదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి పరాభవం తప్పదన్నారు.

రాయచోటి: రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్ష పై స్టే విధిస్తూ సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీ యమని నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ అల్లా బకాస్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు చెన్నకృష్ణ, ఉబేదుల్లా, ఖాదర్ ఖాన్ ,యూత్ రఫిక్, వసీం అత్తార్, మహమ్మద్ ఖాన్, మోదిన్బాషా పాల్గొన్నారు.

పేదలకు అండగా నిలిచేది వైసిపి ప్రభుత్వమే : ఎమ్మెల్యే

నిమ్మనపల్లి : రాష్ట్రంలో పేద ప్రజలకు అండగా నిలిచేది వైసిపి ప్రభుత్వమేనని ఎమ్మెల్యే నవాజ్బాషా అన్నారు. శుక్రవారం వెంగంవారి పల్లి పంచాయతీలోని సఖిబండవారి పల్లిలో సర్పంచు శ్రీవాణి, వైసిపి నాయకులు నవీన్, మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్రఫీ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక వైసిపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపిపి నరసింహులు, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్ రెడ్డి, మండల వైసిపి ఇన్ఛార్జి ఆర్.ఐ రమణారెడ్డి లతో కలిసి గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను లబ్ధిదారులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచులు సుబ్రమణ్యం, చంద్రాయుడు, మహాదేవ రెడ్డి, వైసిపి నాయకులు నరేంద్ర రెడ్డి, శశిధర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణారెడ్డి, ఎస్సై రామకృష్ణ, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

హైకోర్టు ఉత్తర్వులతో బండిదారి ఏర్పాటు

కలకడ : హైకోర్టు ఉత్తర్వులు మేరకు బండిదారి ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ ప్రదీప్ తెలిపారు. మండలంలోని బాటవారిపల్లి పంచాయతీ అక్కన్న గారికోటకు చెందిన తిరుపతి, చిన్నరెడ్డప్ప, పెద్దరెడ్డప్ప, సహదేవ, రామారావు ,అక్కులమ్మలు ఆక్రమించిన సర్వే నెంబర్ 776,778,779 లోని బండిదారిని అదే గ్రామానికి చెందిన చెన్నప్ప కుమారుడు సిద్దయ్య నాయుడు భూఆక్రమణపై హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తీర్పు మేరకు సిఐ నాగేంద్ర, కలకడ ఎస్ఐ తిప్పేస్వామి, గుర్రంకొండ ఎస్ఐ, పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది గ్రామానికి వెళ్లి గ్రామస్తుల సమక్షంలో బండి దారిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు మేరకు దారిని ఏర్పాటు చేశామన్నారు.

కూరగాయల నర్సరీపై విష ప్రయోగం

కలికిరి : నర్సరీపై విషప్రయోగం జరగడంతో నర్సరీ యజమాని ఎస్.రమణ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత పదిసంవత్సరాలుగా నగరిల్లి క్రాస్, కలికిరి నందు వెజిటేబుల్ నర్సరీ ని నడుపుతున్నానని, ఈనెల 2న రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నర్సరీ మొక్కలకు నీరు పట్టే వాటర్ ట్యాంక్లో మొక్కలను చంపే విషపూరితమైన మందును కలపారని, అది తెలియక మరుసటి రోజు మొలకలకు నీరు పెట్టడం జరిగిందన్నారు. పట్టిన రెండు గంటల సమయానికి నర్సరీలో ఉన్న మొక్కలు మొత్తం చనిపోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు . లక్ష నుంచి లక్షా యాభైవేల వరకు నష్టం వాటిల్లిందని, దీనికి బాధ్యులైన వారిని పట్టుకొని మాకు తగిన న్యాయం చెయ్యవలసిందిగా కోరారు.

విద్యార్థిని గాయపరిచిన అధ్యాపకుడిపై చర్యలు తీసుకోవాలి

పీలేరు : విద్యార్థిని చితకబాదిన అధ్యాపకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి నాయకుల డిమాండ్ చేశారు. పీలేరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఒకే చోట ఉన్న క్రమంలో వీరికున్న క్రీడా మైదానంలో శుక్రవారం సాయంత్రం 8వ తరగతి విద్యార్థి రయాన్ ఆడుకుంటూ కళాశాల గోడపై రాయి వేయడాన్ని గమనించిన కళాశాల తెలుగు అధ్యాపకుడు మురళి తన కళాశాల విద్యార్థులను పంపి ఉన్నత పాఠశాల విద్యార్థి రయాన్ ను పట్టుకు రమ్మని, కళాశాల గదిలో వేసుకుని, చితక బాదడంతో ఆ విద్యార్థి ఒక్కసారిగా కుప్పకూలాడు. విద్యార్థిని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వెంటిలేటర్ పై ఆక్సిజన్ అందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చి ప్రిన్సిపాల్ ని కలిసి ఫిర్యాదు చేశారు.



ఇంటింటా ఓటరు సర్వేలో బిఎల్ఒలు, బూత్ కన్వీనర్లు

ఓటరు జాబితా సవరణకు ఇంటింటా సర్వే

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణంలోని శెట్టిపల్లి రోడ్డులో ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా సర్వే నిర్వహించారు. బిఎల్ఒ, నాలుగో సచివాలయం మహిళా పోలీస్ కవిత పరివేక్షణలో సర్వే నిర్వహించారు. ఓటర్ జాబితాలో చేర్పులు, మార్పులు కొత్తగా ఓటర్ నమోదుకై కేంద్ర ఎన్నికల సంఘం ఈనెల 21 వరకు అవకాశం కల్పించిందన్నారు. అందుకుగాను ఓటర్ జాబితాను పరిశీలనకు టిడిపి 161 బూత్ కన్వీనర్ శరత్కుమార్ పరిశీలించగా బిఎల్ఎ బూత్ కన్వీనర్ హరి, శీతవారిపల్లి రెడ్డప్ప, ఓటర్ సవరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

యువ రచయిత వీరయ్య మృతి

ప్రజాశక్తి-కలికిరి



వీరయ్య (ఫైల్ ఫొటో)

గత నెల రోడ్డు ప్రమాదానికి గురై తిరు పతి స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువ రచయిత జరుగుమల్లి వీరయ్య(47) గురువారం సాయంత్రం మృతి చెందారు. జూలై 5వ తేదీన కలికిరి బస్టాండ్ సమీపంలోని తిమ్మారెడ్డి కాంప్లెక్స్ ఎదురుగా రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వీరయ్యను వేగంగా ద్విచక్ర వాహనం నడుపుతున్న పల్లవోలకు చెందిన నవీన్ ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలై అపస్మారస్థితికి చేరుకున్నాడు. స్థానికులు అతన్ని సమీపంలో వున్న ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. మెరుగైన చికిత్స కొరకు తిరుపతి స్విమ్స్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్యం మెరుగవడంతో హోమ్ కేర్ నిమిత్తం గత నెల 28వ తేదిన వైద్యులు ఇంటికి పంపించారు. రెండు రోజుల క్రితం తీవ్ర జ్వరం రావడంతో అతన్ని స్విమ్స్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, బీటెక్ చదువుతున్న కుమార్తె, పదవ తరగతి చదువుతున్న కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి కలికిరి ఆస్పత్రికి చేరుకుని మృతదేహానికి నివాళి అర్పించారు. ఆయన కుటుంబానికి ఏ అవసరం వచ్చినా అండగా ఉంటామని భరోసానిచ్చారు.

పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-గాలివీడు

పాఠశాలల ఆకస్మిక తనిఖీల్లో భాగంగా మండల విద్యాశాఖ అధికారి-1 పిల్లి నాగరాజ శుక్రవారం తూము కుంట, ఎగువ మూల పాఠశాలలకు విచ్చేసి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి, రికార్డులను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులకు తగు సూచనలు, సలహాలిచ్చారు. ప్రతిరోజూ మండలంలోఏదోఒక మారుమూల ప్రాంతలలోవున్న పాఠశాలను తనిఖీ నిర్వహిస్తానని గైర్హాజరయ్యే ఉపాధ్యాయులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని వత్తలూరు ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కార్యక్రమంలో భాగంగా మండల ఇఒపిఆర్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇఒపిఆర్డి ప్రకాశం మాట్లాడుతూ పాఠశాలలో మరుగుదొడ్లు సరిగా ఉన్నాయా, పాఠశాలలో విద్యార్థులు సరైన సమయానికి పాఠశాలకు వస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థుకు భోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, పాల్గొనడం జరిగింది.

అంగన్వాడీలది నిస్వార్థ సేవ :'చింతల'

ప్రజాశక్తి-పీలేరు

అంగన్వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు, సహాయకులు ప్రజలకు నిస్వార్థ సేవలను అందిస్తున్నారని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం పీలేరులో ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన తర్వాత అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులకు అందుబాటులో పీలేరుకు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం అవసరమని గుర్తించి, మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్బాషా, జడ్పిటిసి ఏటి రత్నశేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎస్ఎండి షఫీ, వైస్ ఎంపిపి హరిత, వెంకటా చలపతి, కలకడ ఎంపిపి శ్రీదేవి రవికుమార్, ఎంపిడిఒ మురళీమోహన్ రెడ్డి, ఎంఇఒ లోకేశ్వర్ రెడ్డి, సిడిఒఒ రాజమ్మ, సిడిపిఒ రాజమ్మ, అంగన్వాడీ సూపర్వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైం కార్నర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టాస్క్ఫోర్స్ డిఎస్పి మురళీధర్

పది మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

పది దుంగలు, అంబులెన్స్ స్వాధీనం : టాస్క్ఫోర్స్ డిఎస్పి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

చెక్ పోస్టుల వద్ద అంబులెన్స్ సైరన్ వేసుకుని, లోపల రోగి ఉన్నాడని చెప్పి ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న పదిమంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుంచి పది దుంగలతో పాటు అంబులెన్స్ను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ఫోర్స్ డిఎస్పి మురళీధర్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్నూలు డిఐజి సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు కడప సబ్ కంట్రోల్ నుంచి ఆర్ఐ చిరంజీవి టీమ్ లోని ఆర్ఎస్ఐ రాఘవేంద్ర బృందం బాలపల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారని తెలిపారు. రైల్వే కోడూరు రేంజిలోని బాలపల్లి ఈస్ట్ రేంజి అటవీ ప్రాంతంలో ఒక వ్యక్తి మోటార్ సైకిల్ మీద కనిపించగా అతను సమాధానం చెప్పక పోవడంతో అదుపులోకి విచారించినట్లు తెలిపారు. ఒక అంబులెన్సులోఎర్రచందనం దుంగలను లోడ్ చేస్తుండగా చుట్టుముట్టి ఏడుగురు స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారిని విచారించగా నెల్లూరు జిల్లా వింజమూరుకు చెందిన రమణారెడ్డి అనే వ్యక్తి తమిళనాడుకు చెందిన ఏలగిరి అనే మేస్త్రీ ద్వారా కూలీలను సమకూర్చుకుని బెంగుళూరుకు పంపుతున్నారని అక్కడ నుంచి ప్రసాద్ అనే వ్యక్తి తమిళ కూలీలను తీసుకుని అనంతపురం, గుత్తి మీదుగా తిరుపతి చేరుకుంటారని చెప్పారు. అక్కడ నుంచి బాలపల్లి అటవీ ప్రాంతానికి పంపిస్తారని అన్నారు. బాలపల్లిలో దుంగలు తీసుకుని అంబులెన్సులోకి ఎక్కించుకుంటారని లక్ష్మీనరసయ్య అనే వ్యక్తి అంబులెన్సుకు డ్రైవర్గాను, ప్రసాద్, మహేష్ అనే వ్యక్తులు రోగులుగా నటిస్తు ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్నారని తెలిపారు. ఈ కేసులో మొత్తం 14మంది ఉండగా పది మందిని అరెస్టు శామన్నారు. అరెస్టు అయిన వారిలో కడపకు చెందిన నిమ్మల ప్రసాద్, లక్ష్మీనరసయ్య, పొద్దుటూరుకు చెందిన జి.సతీష్ కుమార్, తమిళనాడు తిరువన్నామలైకు చెందిన మరిదిరి, గోవిందన్, కాళి, జీ.సేతు, కాశి, హరి, రాజు మాణిక్యం లుగా గుర్తించామన్నారు. మరో నలుగురి కోసం గాలించడానికి ఆర్ఐ సురేష్ కుమార్రెడ్డితో ప్రత్యేక టీమ్ నియమించారు. ఈ కేసును తిరుపతి టాస్క్ఫోర్స్ పోలీసుస్టేషన్లో కేసు నమోదు చేసి సిఐ జి.శ్రీనివాసులు దర్యాప్తు చేస్తారని తెలిపారు. పట్టుబడిన దుంగలు, వ్యాను కలిపి సుమారు రూ.20లక్షల వరకు ఉంటుందన్నారు. ఈ కేసులో కింగ్ పిన్ల కోసం గాలిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ఐ సురేష్కుమార్రెడ్డి, సిఐ శ్రీనివాసులు, ఎఫ్ఆర్ఒ ప్రేమ పాల్గొన్నారు.